




జాతీయ మహాసభలను జయప్రదం చేయండి :సిఐటియు

ప్రజాశక్తి-నెల్లూరు :స్థానిక వేదాయపాళెం ప్రాంతంలోని సిపిఎం రూరల్ కార్యాలయం (మన్సూర్ భవన్)లో సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిస్తూ ముద్రించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో సిఐటియు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు పాల్గొని ఆవిష్కరించి మాట్లాడారు. డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగనున్న ఈ మహాసభలు మన రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా మార్చి తీవ్రమైన అన్యాయానికి పాల్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో జరుగుతున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలు ఎంతో ప్రాధాన్యం సంతరిం చుకున్నాయన్నారు. జనవరి 4న విశాఖపట్నంలో జరిగే ప్రదర్శన, బహిరంగ సభలో నగర, రూరల్ ప్రాంత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం. సుధాకర్, కార్యదర్శి కె. పెంచల నరసయ్య, ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్, క ష్ణమూర్తి, గౌరీ ప్రసాద్, సిహెచ్. గురవయ్య పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

'సోమశిల' గెస్ట్‌హౌస్‌కు నిర్లక్ష్యపు తుప్పు..!

- బిల్లులు మస్త్...పనులు శూన్యం..
- చిరుద్యోగుల పేరుతో కాంట్రాక్ట్ వర్క్‌లు
- అధికారుల చేతివాటం

రాష్ట్రానికి తలమానికైన సోమశిల ప్రాజెక్టు నెల్లూరు జిల్లాకు ప్రత్యేకమైనది.. ఇది ఒకప్పుడు పర్యాటక కేంద్రం... ప్రాజెక్టు చూడానికి వచ్చే మంత్రులు, ఎంఎల్‌ఎలు, అధికారులు, పర్యాటకులు ఇక్కడ నిర్మించిన అతిథి గృహాలను వినియోగిం చుకుంటున్నారు. ఎంతో విశాలమైన స్థలంలో సోమశిల అతిథి గృహాలు 1987లో ఒకటి.. 1995లో మరొకటి రెండు నిర్మించారు.. ఇటీవల అతిథి గృహాలు అధికారుల నిర్లక్ష్యానికి సాక్ష్యంగా మారి పోతున్నాయి... కనీసం మరమ్మతులకు నోచుకోవడం లేదు. శిథిలమైపోతున్నాయి. ప్రభుత్వం మరమత్తుల కోసం నిధులు ఇస్తున్నా.. ఇక్కడ కొందరు అధికారులు చిరుద్యోగుల పేరుతో కాంట్రాక్ట్ వర్కులు చేసినట్లు చూపి అక్రమాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు విచారించి సోమశిల ప్రాజెక్టు విశిష్టతకు అద్దంపట్టే అతిథి గృహాలను అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు జిల్లా కీర్తిలో సోమశిల ప్రాజెక్టు కీలకమైయింది.. జిల్లా విభజన జరిగే ఇక్కడ ప్రజలకు సోమశిల ప్రాజెక్టు మాత్రమే పర్యాటక కేంద్రంగా మారుతొంది. ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా మార్చడానికి ఉన్నతాధికారులు ఆలోచన చేస్తున్నారు. సోమశిల బ్యాక్ వాటర్‌లో బోటు షికారు వంటి సదుపాయాలు కల్పిస్తే ఇక్కడకు పర్యాటక కేంద్రంగా మారే అవకాశం ఉంది. ఇక్కడ ఉన్న సోమశిల ప్రాజెక్ట్‌లోని ప్రభుత్వ అతిథి గృహం (సోమశిల గెస్ట్ హౌస్) పరిస్థితి దయనీయంగా కనిపిస్తోంది. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అధికారులు, మంత్రులు, ఇతర అధికారులు వచ్చినప్పుడు సేద తీరడానికి, అటు తర్వాత పర్యాటకులకు ఉపయోగపడేలా గెస్ట్ హౌస్ నిర్మాణం జరిగింది. 1987లో పెద్ద గెస్ట్ హౌస్ నిర్మాణం చేసి, మంచి సదుపాయాలు కల్పించారు. మళ్లీ 1995లో మరో గెస్ట్ హౌస్ నిర్మాణం చేశారు. పదేళ్ల నుంచి నిర్వాహణ లేకపోవడంతో కనీస మరమ్మతులకు నోచుకోవడం లేదు. లైటింగ్, భద్రత కూడా కనిపించడం లేదు. స్థానికులు ఆ ప్రాంతానికి వెళ్లాలంటే హడలిపోతున్నారు.

బిల్లులు మస్తు...పనులు శూన్యం..

సోమశిల గెస్ట్ హౌస్‌కు రెండేళ్లుగా నిర్వహణకు నిధులు మంజూరు అయినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎలాంటి అభివద్ధి పనులు జరగలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. రాత్రి వేళ సరైన లైట్లు వెలగడం లేదు. వాచ్‌మన్ లేడు.. అతిథి గృహ నిర్వహణ సాధారణంగా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పర్యవేక్షణలో ఉండాల్సి ఉండగా, సబ్‌డివిజన్‌లో డీఈఈ పోస్టు ఖాళీగా ఉండటంతో ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ స్వయంగా ఛార్జ్ తీసుకున్నారని తెలుస్తోంది. ఇదే అవకాశంగా తీసుకుని గెస్ట్ హౌస్ నిర్వహణను మరో సబ్‌డివిజన్‌కు బదిలీ చేయించుకున్నట్లు సమా చారం. గుట్టుచప్పుడు కాకుండా వర్క్ ఆర్డర్లు, వాచ్ అండ్ వార్డ్ బిల్లులు, నామినేషన్ బిల్లులు మంజూరు చేసుకుంటూ, ఒకే కాంట్రాక్టర్ పేరుతో బిల్లులు సృష్టిస్తున్నారని ఆరోపణలున్నాయి. చిన్న చిన్న మొత్తంలో బిల్లులు వస్తున్నా పనులు చేయకుండా చేసినట్లు సృష్టించి కాంట్రాక్టర్ సంతకాలూ ఉద్యోగులే వేసి, కాంట్రాక్టర్, అధికారి, ఉద్యోగి కలిసి నిధులు పంచుకుంటున్నారనే విమర్శలున్నాయి.. సోమశిల ప్రాజెక్ట్ డివిజన్ -1, సోమశిలలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ సిబ్బంది, కార్యనిర్వాహక ఇంజనీర్, సహాయక ఇంజనీర్లు కొంత మంది, కార్యాలయంలో పనిచేయుచున్న ఒక జూనియర్ అసిస్టెంట్ అందరూ కలిసి పనులు పంచుకుని కాంట్రాక్టర్ అవతారమెత్తారనే విమర్శలున్నాయి. అక్కడే పనిచేస్తున్న కొంత మంది కాంట్రాక్టర్ల పేరుతో గుట్టు చప్పుడు కాకుండా ఈ తతంగం చేస్తున్నట్లు తెలిసింది. లక్ష లోపు నామినేషన్ బిల్లులు, పదివేల లోపు వర్క్ ఆర్డర్లు విరివిగా మంజూరు చేసు కుంటున్నట్లు, కొత్తగా వాచ్ అండ్ వార్డు బిల్లులు అని రూ 5000 వేల లోపు రూ 6000లోపు పనులు కల్పించి తక్కువ వర్కర్లను చూపి ఎక్కువ మంది పని చేసినట్లు దొంగ బిల్లులు, కొన్ని కొన్ని పనులు చేయకుండానే బిల్లులు మం జూరు చేసుకుం టున్నట్లు ఆరోపణ లు ఉన్నాయి.



సోమశిలలో గెస్ట్ హౌస్ నిర్లక్ష్యపు దృశ్యం

బినామి పేరుతో చేతివాటం..?

సోమశిల డివిజన్-1 కార్యాలయంలో ఓ చిరు ఉద్యోగి అధికారికి నమ్మిన బంటుగా మారి మొత్తం వ్యవహారాన్ని నడుపుతున్నాడన్న ఆరోపణలు వినిపి స్తున్నాయి. కార్యాలయ కంటింజెంట్ బిల్లులనూ ఆ ఉద్యోగి పేరుపైనే ఉంటాయని తెలుస్తోంది. ఉద్యోగుల బిల్లులు మంజూరు కావాలంటే ఎ4 బండిళ్ల ఇవ్వాలన్న ఆదేశాలు జారీ చేసినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. అతిథి గృహం పేరుతో ప్రతి మూడు నెలలకు బిల్లులు మంజూరు చేసినా పనులు జరగడం లేదని తెలుస్తోంది. ఇక్కడ పర్యవేక్షణ లేకపోవడంతో ఓ అధికారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, సోమశిల గెస్ట్ హౌస్‌కు పూర్వవైభవం తీసుకురావాలని పర్యాటకులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.



గెస్ట్ హౌస్ భవనం..

పెంచలయ్య కుటుంబానికి కాంగ్రెస్ రూ. లక్ష సాయం

ప్రజాశక్తి-నెల్లూరు : ఇటీవల నెల్లూరు నగరంలో గంజాయి మాఫియా చేతిలో దారుణంగా హత్యకు గురైన ప్రజానాట్యమండలి కళాకారుడు, సిపిఎం నాయకులు కె.పెంచలయ్య కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నారపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి రూ. లక్ష సాయం అంద జేశారు. తన వ్యక్తి గత నిధుల నుంచి ఆ సాయం అంద జేశారు. ఇటీవల నగరంలో నిర్వహించిన పెంచలయ్య సంస్మరణ సభలో నారపురెడ్డి కిరణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. పెంచలయ్య కుటుంబానికి తమ వంతు సహాయంగా రూ. లక్ష అందజేస్తానని చెప్పారు. ఆ మేరకు తన అనుచరుల ద్వారా రూ. లక్ష పెంచలయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిఐటియు రూరల్ కార్యదర్శి కె పెంచల నరసయ్య, కాంగ్రెస్ నగర ఉపాధ్యక్షులు సంజయ్, ఇర్షాన్, ప్రధాన కార్యదర్శి సుధీర్, ధనుంజయ్ ఉన్నారు.



సాయం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భవన నిర్మాణ కార్మికుడికి సాయం

ప్రజాశక్తి -నెల్లూరు : స్థానిక 31వ డివిజన్ శ్రీలంక కాలనీ ప్రాంతంలో కొండా నరేష్ ప్లంబర్ కార్మికుడు పనిచేస్తున్న ప్రాంతంలో ప్రమాదవశాత్తు గోడ కూలి కుడి చెయ్యి విరిగింది. సిఐటియు ఆధ్వర్యంలో రూ.50 వేలు నష్టపరిహారం అందజేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) రూరల్ కమిటీ ఆధ్వర్యంలో భవన యజ మానితో చర్చలు జరిపి ఆ కార్మికుడికి చాలా పేద కుటుంబానికి చెందిన వాడని, వైద్యం కోసం ఆర్థికంగా ఆదుకోవాలని యజమానితో చర్చలు జరిపి ఆ కార్మికుడికి వైద్య ఖర్చులు ఆర్థిక సహాయం చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ గౌరవాధ్యక్షుడు కొండా ప్రసాద్, రూరల్ కార్యదర్శి ఎస్కె ఖలీల్, అధ్యక్షులు రంగయ్య ,సిఐటియు నాయకులు నాగేశ్వర్ రెడ్డి, మేస్త్రి శివకుమార్, ఎన్. రాజకుమార్ పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న నాయకులు

నేడు పల్స్‌పోలియో

జయప్రదం చేయాలని కోరుతూ ర్యాలీ

ప్రజాశక్తి-నెల్లూరు

నేడు జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని సిబ్బంది విజయవంతం చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టరు వి.సుజాత పేర్కొన్నారు. నేడు జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని డిఎంహెచ్‌ఒ డాక్టరు వి.సుజాత జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు, ఐదు సంవత్సరాలలోపు బిడ్డలు ప్రతి ఒక్కరికి ఈ పోలియో చుక్కలు వేయించాలంటూ పెద్ద ఎత్తున ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం డిఎంహెచ్‌ఓ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు అంగవైకల్యరహిత సమాజాన్ని అందజేసేందుకు సమిష్టి కృషి అవసరమని, ఈ నేపథ్యంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి 5 సంవత్సరాల లోపు ప్రతి బిడ్డకు వారి తల్లిదండ్రులకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ శాఖ అధికారి వారి కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడో శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతిజ్ఞ చేయించారు. డిఎల్ఎటివో డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, డిఐఓ డాక్టర్ ఉమామహేశ్వరి, డెమో కే కనక రత్నం, డి ఎం ఓ ఈ హుస్సేన్ అమ్మ, డిపి ఎం ఓ డాక్టర్ సునీల్ కుమార్, పిఓ ఎన్ సి డి డాక్టర్ యశ్వంత్, ఎఫ్ డి పి నోడల్ ఆఫీసర్ డాక్టర్ అమరేంద్ర నాథ్ రెడ్డి, ఏపీడిమియాలజిస్ట్ డాక్టర్ భాస్కర్ ఉన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఓ వి. సుజాత

'ఉపాధి' చట్టాన్ని యథావిధిగా సాగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు, కౌలు రైతుల సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో వి బి జి రాంజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2005లో మహాత్మా గాంధీ పేరుతో చట్టం గ్రామీణ పేదలకు ఉపాధి హామీతో పాటు పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం అమలు చేయడం వల్ల గ్రామీణ ప్రాంతాలల్లోని కోట్లాదిమంది జీవితాల్లో మార్పు తీసుకువచ్చిందని తెలిపారు ఈ నేపథ్యంలో 2005 చట్టాన్ని యథావిధిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

'కిమ్స్'లో ప్రీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి :కిమ్స్ ఆసుపత్రిలో ప్రీ కిస్మస్ వేడుకలు నిర్వహించారు. శనివారం సాయంత్రం సూపర్ స్పెషాలిటీ స్పెషలిస్టు డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, టెక్నిషియన్లు, అడ్మిస్టేషన్ సిబ్బంది అంతా ఉత్సహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత కేక్ కట్‌శారు. కీస్తు జననం గురించి తెలియ జేశారు. సాంస్కృతిక కార్యక్ర మాలు నిర్వహిం చారు. డాక్టర్లు, సిబ్బంది స్కిట్స్, గేమ్స్ నిర్వహించారు. ఎప్పుడు పని ఒత్తిడిలో ఉండే సిబ్బంది నిరంతరం సేవలం దిస్తున్నారని, చీఫ్ అపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ సతీష్‌కుమార్, చీఫ్ అడ్మినిస్టేషన్ ఆఫీసర్ డాక్టర్ రోహిణి ప్రియ లక్ష్మీ తెలిపారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



ప్రీ క్రిస్మస్ వేడుకల్లో డాక్టర్లు, సిబ్బంది

'టిఆర్ఆర్'లో ముగిసిన సదస్సు

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాల అంతర్జాతీయ సదస్సు రెండో రోజు సమావేశం జరిగింది. శనివారం జరిగిన సదస్సుకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ అధ్యక్షత వహించారు. పత్ర సమర్పణలన్నీ అద్భుతమైన విశ్లేషణలతో , విభిన్న కోణాలతో తమ అభిప్రాయాలను వ్యూహాలను పత్ర సమర్పకులు తెలియ ాజేశారని, త్వరలో సదస్సులోని పత్రాలన్నింటినీ ఒక పుస్తక రూపంలోకి తీసుకొస్తామని తెలిపారు.. ముగింపు సమావేశంలో ఆత్మీయ అతిథిగా విచ్చేసిన డాక్టర్ రంగిశెట్టి రమేష్ అభ్యుదయం, విప్లవ అస్తిత్వవాద కవిత్వాలలో వచ్చిన నూతన ధోరణులు, మార్పులు గురించి విశ్లేషించారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం తెలుగు విభాగాధిపతి ఆచార్య ఎన్వి కష్ణారావు,, ఆత్మీయ అతిథిగా ఆంగ్ల విభాగం తరపున మాట్లాడుతూ డాక్టర్ పి. రాజగోపాల్ బాబు మాట్లాడారు.. సదస్సు సమన్వయకర్త డాక్టర్ కొమ్మనబోయిన సుజాత సదస్సు నివేదికను సమర్పించారు.

బహుమతులు పంపిణీ

ప్రజాశక్తి- కందుకూరు : జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా కందుకూరు విద్యుత్ శాఖ తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అత్తంటి వీరయ్య ఆధ్వర్యంలో కందుకూరు గాయత్రి డిగ్రీ కాలేజ్ విద్యుత్ పొదుపు పై డిగ్రీ విద్యార్థులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వివరించారు. విద్యుత్ పొదుపు పై విద్యార్థులతో మాట్లాడించి వారికి బహుమతులు అందజేశారు. శ్రీ గాయత్రి కాలేజీ ప్రిన్సిపాల్ గీతా శ్రీనివాస్, విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లపై అవగాహన

ప్రజాశక్తి -గుడ్లూరు : పన్ను వసూళ్లపై ఎంపిడిఓ వై వెంకటేశ్వరరావు అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి శిక్షణ తరగతులు శనివారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు డిజిటల్ అసిస్టెంట్లు వీఆర్వోలు సర్వేర్లు జీఎస్టీ ఎంపీడీవో విజయ్ భాస్కర్ డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీ లత పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రదర్శన

ప్రజాశక్తి -సైదాపురం : సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లాలో కొనసాగిం చాలంటు ప్రయివేటు పాఠశాలాల విద్యార్థులు జెఎసి ఆద్వర్యం లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గెలాక్సీ ఇంగ్లీషు మీడియం పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ గౌస్ మాట్లాడారు. సైదాపురం మండలాన్ని నెల్లూరు జిల్లా లో కొనసాగించాలని డిమాండ్ చేశారు. జె ఏ సి కో కన్వీనర్, అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సాహెబ్ భగవతి సర్దార్ షఫీ హారన్ ఐదు రోజులుగా జరుగుతున్న నిరసన దీక్షలకు మద్దతు తెలిపిన విద్యాసంస్థల అధినేతలకు ధన్యవాదాలు తెలిపారు.కో కన్వీనర్లు నక్కిన బోయిన గంగాధర్ ,నాగరాజు, రాము,ఆంధ్రప్రదేశ్ పూలే టీచర్ ఫెడరేషన్ నాయకులు సి హెచ్ హరికష్ణ , ప్రధాన కార్యదర్శి జివి రత్నం, యూత్ నాయకులు పవన్ ఉన్నారు.



పలుచోట్ల 'స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర..

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని అధికారులు ప్రజా సమస్యలు ప్రధాన అజెండగా పనిచేయాలని ఎంఎల్‌ఎ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం ఆయన స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ మేరకు ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వయంగా ఎంఎల్‌ఎ చీపురు పట్టి రోడ్లను శుభ్రం చేశారు. పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు.కార్యక్రమంలో సాధు శ్రీలత, ఎంపిడిఓ వై వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ ఎడి శేషారెడ్డి, తహశీల్దార్ నయిమ్ అహ్మద్, ప్రత్యేకాధికారి చెన్నకేశవులు మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, కాకుమాని ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : స్థానిక టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వర్ణాంధ్ర,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. కళాశాల జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జరిగినటువంటి కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడారు. ఇంకా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండల నరేంద్ర,. జంతు శాస్త్ర విభాగ ఇన్చార్జ్ డాక్టర్ ఇట్టా అనూష మాట్లాడారు. అనంతరం కళాశాలలోని వర్మి కంపోస్ట్ యూనిట్ నందు వానపాములను విడుదల చేసి వర్మి కంపోస్ట్ తయారీ ప్రక్రియను ప్రారంభించారు.

సర్టిఫికెట్లు పంపిణీ

కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యావరణ పరిరక్ష- అవకాశాలు అనే అంశంపై కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణాన్ని గురించి పరిసరాలు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ దాసరి శిరీష గారు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



వలేటివారిపాలెంలో


ఉలవపాడు :జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉలవపాడులో స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యా వరణంలో అవ కాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డి. సుజాత, ఆంగ్ల అధ్యాపకులు వి.ఎస్. ప్రసన్న కుమార్ పరార్యవరణం ఆవశ్యకతపై మాట్లాడారు.అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుడ్లూరు : ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరి పరిరక్షించాలని ఎంపిడిఓ వై వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం దగ్గర నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. అంగన్‌వాడీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభం

ఎంఎల్‌ఎ 'ఇంటూరి'చొరవ

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్‌ఎ ఇంటూా నాగేశ్వరరావు చొరవతో నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం లేఅవుట్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు ప్రక్రియ ప్రారం భమైంది. పట్టణంలోని కోవూరు రోడ్డులో నాలుగో తరగతి ఉద్యోగులు జనార్ధన స్వామి మాన్యం భూమిని కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు ఏర్పాటు చేశారు. లే అవుట్‌లో ప్లాట్ల రిజిస్ట్రేషన్లు కొంతకాలం పాటు బాగానే జరిగాయి. ఆ తర్వాత ఆ భూమిని దేవాదాయ శాఖ భూమిగా రికార్డుల్లో నమోదు చేసి ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు కాకుండా నిలిపివేశారు. నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన లే అవుట్‌లో ఇప్పటికే ఇళ్లతో పాటు పెద్ద పెద్ద భవనాలు నిర్మించి ఉన్నారు. గత 15ఏళ్లుగా ఇక్కడ ఏ స్థలాన్ని ఏ ఇంటిని కొనుగోళు ,, అమ్మకాలు సాగించటానికి వీలుగాని పరిస్థితుల్లో ఉన్నాయి. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ఎవరైనా అమ్ముకోవాలంటే అతి తక్కువ ధరకు అమ్ముకొని అగ్రిమెంట్లు చేసుకునే పరిస్థితి ఉంది. ఈ సమస్యను పరిష్కారం చేయాలని2024 ఎన్నికల సందర్భంగా టిడిపి తరపున పోటీ చేస్తున్న ఇంటూరి నాగేశ్వరరావును అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు కోరారు .దీంతో ఆయన గెలిచిన తర్వాత చొరవచూపపి సంబంధిత అధికారులతో మాట్లాడి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం లే అవుట్ ను ఎండోమెంట్ నుంచి తొలగించారు. రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేయడంతో అనేకమంది ఎంఎల్‌ఎను అభినందించారు.



ఇంటూరి నాగేశ్వరరావు. ఎంఎల్‌ఎ

విద్యార్థిని ఆత్మహత్యపై

సమగ్ర విచారణ చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ప్రియాంక ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరగాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. శనివారం ఈ మేరకు భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఆర్ఓను కలిసి సమస్యను వివరించి విద్యార్థిని లావణ్య మృతి వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి వెన్ను నరేంద్ర మాట్లాడుతూ, ఈ సంఘటన వెనుక అనుమానాస్పద పరిస్థితులు, పలు ఒత్తిళ్లు ఉన్నాయని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే, ఈ విద్యా సంవత్సరంలో నగరంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నందున వాటిని అరికట్టే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఎఫ్ఐ కార్పొరేషన్ కమిటీ కార్యదర్శి జి. విష్ణు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎరువుల దుకాణంలో తనిఖీ

ప్రజాశక్తి - లింగసముద్రం

మండలంలో చిన్నపవని,పెదపవని గ్రామాల్లోని ఎరువులు –విత్తనాల దుకాణాల్లో ఇన్‌ఛార్జి మండల వ్యవసాయ అధికారిణి సిహెచ్. దుర్గ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ఎరువులు, వ్యాపారులందరికీ ఎరువులు అధిక ధరకు అమ్మినా, కత్రిమ కొరత సష్టించిన తగిన శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వడ్డెర వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

నేడు 'చలో బోదన'

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రేమించి మూడేళ్ల దాంపత్య జీవనం గడిపి కుటుంబ సభ్యుల ప్రేరణతో మరో యువతిని వివాహం చేసుకొనే ప్రయత్నం చేస్తున్నాడంటూ ఓ బాధితురాలు జ్యోతి గడిచిన పది రోజులుగా బోదనలో భర్త ఇంటి ఎదుట దీక్ష చేస్తుందని, ఆమెకు మద్దతుగా వడ్డెర వృత్తిదారులు నేడు చలో బోదన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.బాలవెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం నగరంలోని మినీ బైపాస్ రోడ్ వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కోటకొండ వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ వాకాడ మండలం కొండాపురం గ్రామానికి చెందిన మళ్లీ జ్యోతిని ప్రేమ పేరుతో చిలకూరు మండలం చిట్టమూరు గ్రామానికి చెందిన చిట్టెముడు జగదీశ్ రెడ్డి వివాహం చేసుకున్నాడన్నారు. మరో అమ్మాయిని వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుని పెళ్లి చేసుకొనే ప్రయత్నం చేయగా జ్యోతి తల్లి నిలిపి వేసిందన్నారు. నాటి నుంచి జగదీశ్ రెడ్డి, అతని కుటుంబ సభ్యులు జ్యోతిని వేధిస్తున్నా రన్నారు. ఈ నేపథ్యంలో జ్యోతి గత పది రోజులుగా చిలకూరు మండలం బోధన గ్రామంలో భర్త ఇంటి వరండాలో తనకు న్యాయం చేయాలని దీక్ష చేస్తోం దన్నారు. ఆమె అండగా నిలిచేందుకు "చలో బోధన" చేస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు తెలిపారు. జనవరిలో వడ్డెర వృత్తిదారుల సమస్యలపై కలెక్టర్‌కి వినతిపత్రం అందజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు.



మాట్లాడుతున్న వడ్డెర సంఘం నాయకులు

లోకేష్‌ను కలిసిన 'సోమిరెడ్డి

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : సర్వేపల్లి ఎంఎల్ఏ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టిడిపి రాష్ట్ర కార్యాలయంలో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. జిల్లాలోనూ, తన నియోజ కవర్గంలోని సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అనేక పనులకు సంబంధించి మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సోమిరెడ్డి తెలిపారు.

కేన్సర్ నివారణకు ఆధునిక చికిత్సలు

ప్రజాశక్తి-నెల్లూరు :కేన్సర్ నివారణ చికిత్సలో ఇటీవల విప్లవాత్మక సాంకేతిక మార్పులు చోటుచేసుకున్నాయని నగరంలోని మెడికవర్ హాస్పిటల్స్ రేడియేషన్ ఆంకాలజీ నిపుణురాలు డాక్టర్ హరిప్రియ తెలిపారు. శనివారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో మాట్లాడుతూ ఒకప్పుడు ప్రాణాం తకంగా భావించిన క్యాన్సర్‌ను, ఇప్పుడు సమయా నుకూల నిర్ధారణతో ఆధునిక చికిత్సా పద్ధతుల ద్వారా పూర్తిగా నయం చేయడం సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ ఆధునిక పద్ధతుల్లో 'బ్రాకీథెరపీ' ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నదని వివరించారు. పలువురు మెడికవర్ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి- సైదాపురం మండలంలోని ఊటుకూరు, గిద్దలూరు, సైదాపురం,ఉన్నత పాఠశాలలో శనివారం 120 మంది పదో తరగతి విద్యార్థులకు దాతల సహకారంతో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఎంఇఒలు, చేతులమీదుగా ఇంగ్లీష్ మీడియం మోడల్ పేపర్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ 1 బాలసుబ్రమణ్యం, ఎంఈఓ2 సుప్రియ, సైదాపురం ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసులు, ఊటుకూరు ప్రధానోపా ధ్యాయులు శర్మ, గిద్దలూరు ప్రధానోపాధ్యాయులు మురళి,యుటిఎఫ్ మండల అధ్యక్షుడు కష్ణ కిషోర్, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సోమయ్య,కోశాధికారి ఎస్కె కే అశ్వక్ అహ్మద్,గౌరవ అధ్యక్షుడు బొలిగర్ల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిలర్ లు పుల్లయ్య చెంచయ్య, యుటిఎఫ్ నాయకులు డివిడి కుమార్ పాల్గొన్నారు.



సేవ చేయడానికే వచ్చా..!

ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి : తాను ఉదయగిరి ప్రజలకు సేవచేయడానికే అమెరికా నుంచి వచ్చానని, డబ్బు సంపాదనకు కాదని ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అన్నారు. శనివారం టిడిపి జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఇక్కడే పుట్టి, పెరిగి 25 ఏళ్లు అమెరికాలో వ్యాపారం చేశానని, డబ్బు సంపాదించుకుని పుట్టిన ఊరికి ఏమైనా చేయాలనే ఉద్దేశ్యంతో ఇక్కడకు వచ్చాన న్నారు. ఉదయగిరి ప్రజలు తనను ఆదరించారని, కాకార్ల ట్రస్ట్ పేరుతో ఎన్నో సేవా కార్యాక్రమాలు చేశానన్నారు. 25 ఏళ్లు ఉదయగిరిని వదిలి వెళ్లే పరిస్థితి లేదని, ఇక్కడ ప్రజలకు ఏదైనా చేసిన తరువాతే ఇక్కడ నుంచి వెళ్తానన్నారు. కొందరు వ్యక్తులు తనపై అవినీతి, ఆరోపణలుచేస్తున్నారని, అందులో తమ పార్టీకి చెందిన వారు ఉన్నారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళుతానన్నారు. ఎవరు ఏం చేసినా తనను ఇక్కడ ప్రజలకు దూరం చేయలేరన్నారు. అగ్రిగోల్డ్ విషయంలో తానే ఫోన్ చేసి నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసేలా చూశానన్నారు.తనపై అరోపణల చేయడం సరికాదన్నారు. మద్యం షాపులు విషయంలోనూ, రేషన్ బియ్యం అక్రమ రవాణా విషయంలో ఆరోఫణలు చేస్తున్నారని,తనకు, తన కార్యకర్తలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తన నియోజ కవర్గంలో 18 నెలల కాలంలో సుమారు రూ. 350 కోట్లు అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. సమావేశంలో మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, మాజీ జెడ్‌పి ఛైర్మన్ చెంచల బాబుయాదవ్ ఉన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ సురేష్

వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలు పాటించాలి



ప్రజాశక్తి - కావలి : ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని పేరెంట్స్ కమిటీ కోఆప్షన్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు "ముస్తాబు" అనే కార్యక్రమాన్ని కావలి గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, మంచి అలవాట్లను పెంపొందించుకొని పాఠశాలకు వెళ్లాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్యామ్‌సుధాకర్ మాట్లాడుతూ వ్యక్తిగత ఆరోగ్య సూత్రాలు, మంచి అలవాట్లు క్రమశిక్షణ పెంచుకొని పాఠశాల విద్యను పూర్తి చేయాలని కోరారు. తదనంతరం స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర! కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిరుధాన్యాల సాగుపై శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో దుత్తలూరు మండలం బ్రహ్మేశ్వరంలో రైతులకు చిరుధాన్యాల సాగులో ఆధునిక యాజమాన్య పద్ధతులపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిరుధాన్యాలు, ముతక ధాన్యాలు ప్రాచీన కాలం నుంచే మన వ్యవసాయం, సంస్కృతి, నాగరికతలో విడదీయరాని భాగంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.శారద, డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐ.మురళి, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు సి.మారుతి దేవి, కృషి విజ్ఞాన కేంద్రం సేద్య విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి, ఉదయగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు పి.చెన్నారెడ్డి, మండల వ్యవసాయ అధికారి సి.హెచ్. మదన్ మోహన్, వివిఎ దినేష్ రైతులకు సాంకేతిక మార్గదర్శనం చేశారు. కార్యక్రమంలో చాంపియన్ రైతు సి.హెచ్. అంజి రెడ్డి, కాకర్ల మధుసూదన్ రెడ్డి, లింగాల నాగిరెడ్డి, హనుమంతు నాయుడు, మల్లికార్జున, వి.శ్రీనివాసులు రెడ్డి, కె.రవీంద్ర రెడ్డి, కె. సుబ్బారెడ్డి, హజరత్ రెడ్డి, కంభం వెంకటేశ్వర్లు రెడ్డి, దుత్తలూరు మండల రైతులు పాల్గొన్నారు.



ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని గంగవరం గ్రామంలో శనివారం పోతయ్య ఆయిల్ పామ్ రైతుపొలాన్ని వేదికగా చేసుకుని, కోవూరు సబ్ డివిజన్‌కు చెందిన రైతుల కోసం వరికి ప్రత్యామ్నాయ పంటలు, మార్కెట్ డిమాండ్ ఆధారిత పంటలపై క్షేత్రస్థాయి సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి ఫామ్ ఆయిల్ కంపెనీ మేనేజర్ రామతేజ మాట్లాడుతూ, కంపెనీ తరపున రైతులకు అందిస్తున్న మొక్కల సరఫరా, పంట దిగుబడి, కోత సమయం, మార్కెటింగ్ సౌకర్యాలు, సాని కలెక్షన్ పాయింట్లు, ప్రస్తుత మద్దతు ధరలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోవూరు, కొడవలూరు, విడవలూరు, ఒంచిరెడ్డిపాళెం, సంగంమండలాల రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో నైపుణ్యమైన విద్య

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నైపుణ్యంతో కూడిన విద్యను అందిస్తున్నట్లు ఎంఇఒ సిహెచ్ అనంతలక్ష్మీ పేర్కొన్నారు. ఆత్మకూరులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్లస్టర్ మీటింగ్‌ను శవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ అనంతలక్ష్మీ మాట్లాడుతూ మండలంలో 24 ప్రాథమిక పాఠశాలల నుంచి 60 మంది ఉపాధ్యాయులు, మండలంలోని 13 ఉన్నత పాఠశాలల నుంచి అన్ని సబ్జెక్టుల సంబంధించి ఉపాధ్యాయులతో పాటు ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు నూతన విద్య ఓరవడిని శ్రీకారం చుట్టారు. అందుకు సంబంధించి చిన్నారులకు సులువుగా అర్థమయ్యే విధంగా బోధన ఉపకరణాలను తయారు చేశారు. వీటిని సమావేశంలో ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 చలపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రీ క్రిస్మస్ వేడుకలు



ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రాంగణంలో ప్రీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కిషోర్ మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, సహనానికి ప్రతీక అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకమని, విద్యార్థులు క్రమశిక్షణ, మానవత్వం, పరస్పర గౌరవం వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు క్రిస్మస్ కేరోల్స్, నృత్యాలు, నాటికలతో అలరించారు. సాంటా క్లాజ్ వేషధారణలో విద్యార్థులు చిన్నారులను ఆకట్టుకున్నారు. చివరగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు పట్టణంలోని కొసమ్మతోటలో ఉన్న న్యూ లిటిల్ ఫ్లవర్స్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో ప్రీ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శరత్ చంద్రబాబు - ఫాదర్ ఆఫ్ చైల్డ్ ఆశ్రమం మరియు శ్రీ ఎం. ప్రతాప్ కుమార్ (పాస్టర్) హాజరయ్యారు. ప్రతీ సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్కూల్ కరస్పాండెంట్ నంద కిషోర్ డైరెక్టర్ అనిత చారిటీ కార్యక్రమాల్లో భాగంగా రూ.50వేల శరత్ చంద్రబాబుకు అందజేసి, ఆశ్రమ అభివృద్ధికి ఎల్లప్పుడూ తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులు వివిధ వేషధారణలు, నత్య ప్రదర్శనలతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించారు. కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ కోటయ్య, ఇన్‌ఛార్జి విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

సేవా దృక్పథంతో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- మావులూరు శ్రీనివాసులు రెడ్డి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట



వైసిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని 21వ తేదీ ఆదివారం మండలంలోని రాముడుపాలెం గ్రామంలో మెగా రక్తదాన శిబిరంతో పాటు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల అధ్యక్షులు, రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి మావులూరు శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని, జగనన్న పుట్టినరోజును రాజకీయ ఆరాటాలకంటే ప్రజాసేవగా మలచడమే వైసిపి ప్రత్యేకత అని పేర్కొన్నారు. రక్తదానం వంటి మహత్తర కార్యక్రమం ద్వారా సమాజానికి మేలు చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, వైసిపి అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. అదేవిధంగా ఇందుకూరుపేట మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మావులూరు శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు.

2029 నాటికి కావలిలో బైపాస్ రోడ్డు

ప్రజాశక్తి-కావలి

2029 నాటికి కావలి పట్టణం గుండా బైపాస్ రోడ్డు తీసుకొస్తానని కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి వెల్లడించారు. కావలి పట్టణం 18వ వార్డులో ఇంటింటికి ఎంఎల్‌ఎ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2029నాటికి కావలి పట్టణానికి బైపాస్ రోడ్ తీసుకొస్తానని కావలి ఎంఎల్‌ఎ కావ్య క్రిష్ణారెడ్డి స్పష్టం చేశారు. నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి బైపాస్ రోడ్డుకు సంబంధించిన డిపిఆర్ ఇచ్చానని, ఆయన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి అందజేశారని తెలిపారు. అందుకు గడ్కరీ కూడా సానుకూలంగా స్పందించారని వెల్లడించారు. "ఇంటింటికి ఎంఎల్‌ఎ - సమస్య మీది, పరిష్కారం మాది" కార్యక్రమంలో భాగంగా 18వ వార్డు ఇన్‌ఛార్జ్ శానం హరి ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ఎంఎల్‌ఎ పర్యటించారు.



మాట్లాడుతున్న కావలి ఎంఎల్‌ఎ కావ్యకృష్ణారెడ్డి

ఈ సందర్భంగా వార్డులోని ప్రతి గడపకి వెళ్లి స్థానికులను అడిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని బ్యాలెన్స్ సిమెంట్ రోడ్ల నిర్మాణానికి ఎనిస్ సబ్ ప్లాన్, నుడా ఫండ్స్ కింద రూ.20కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని, నిధులు మంజూరు అయితే వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతను పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తెస్తామన్నారు. జనవరి తర్వాత నుంచి ఇంటింటికి ఎంఎల్‌ఎ కార్యక్రమాన్ని పల్లె ప్రాంతాలకు విస్తరిస్తామని వారి స్థితిగతులను కూడా తెలుసుకుని వారి సమస్యను కూడా పరిష్కరిస్తానని హామీనిచ్చారు. కూటమి ప్రభుత్వానికి, తనకు వేసిన ఓటు వృథా కానివ్వబోనని తెలిపారు. జవాబుదారీతనానికి నిదర్శనంగా కావలి ఎంఎల్‌ఎ ఉంటారని, ప్రజలు చెప్పుకునేలా మెచ్చుకునేలా పని చేస్తానని ఎంఎల్‌ఎ వెల్లడించారు. కార్యక్రమంలో కావలి కమిషనర్ శ్రావణ్‌కుమార్, తహశీల్దార్ శ్రావణ్‌కుమార్, టిడిపి పట్టణ అధ్యక్షులు, గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబూరావు, సోమశిల మాజీ చైర్మన్, కండ్లగుంట మధుబాబు నాయుడు, టిడిపి రాష్ట్ర నాయకులు మొగిలి కల్లయ్య, 19, 26వ ఇన్‌ఛార్జ్‌లు ఏగూరి చంద్రశేఖర్, గంగినేని వెంకటేశ్వర్లు నాయుడు, పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

స్వచ్ఛత అనేది ప్రతిఒక్కరి సామాజిక బాధ్యత అని పెద్దలు పిల్లలకు పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించాలని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ప్రతినెలా 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమం శనివారం స్థానిక మండలంలోని జొన్నవాడ గ్రామంలో నిర్వహించగా ఆమె పాల్గొని ఆలయ ప్రాంతంలో ఆమె స్వయంగా చీపురు పట్టి శుభ్రపరచి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తలపెట్టిన కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు కలిసి నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నిత్యజీవితంలో పరిశుభ్రత ప్రతిఒక్కరూ భాగం కావాలని ఆమె వెల్లడించారు. కామాక్షమ్మ ఆలయానికి వచ్చే భక్తులు వ్యర్థాలను ఎక్కడంటే అక్కడ వేయకుండా డస్ట్ బిన్‌లో వేసి ఆలయ శుభ్రతకు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం పెనుబల్లి గ్రామంలో ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ముస్తాబు కార్యక్రమం లో పాల్గొన్నారు. విద్యార్థులతో మమేకమై చదువుతోపాటు వారి సమస్యలను సైతం తెలుసుకున్నారు. విద్యార్థులందరూ శుభ్రంగా ఉంటూ చక్కగా యూనిఫాం వేసుకొని శ్రద్ధతో చదువుకుంటూ పాఠశాలలో క్రమశిక్షణ మెలగాలన్నారు. విద్యార్థులందరూ కలిసి తమ పాఠశాలకు స్పోర్ట్స్ కిట్స్ కావాలని కోరగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అందజేస్తామని హామీనిచ్చారు. జొన్నవాడ దేవస్థానం చైర్మన్ తిరుమూరు వేణుగోపాల్ రెడ్డి, ఇఒ ఆర్వభూమి శ్రీనివాసులు రెడ్డి, గ్రామ సర్పంచులు కందికట్టు పెంచలయ్య, ఓడా పెంచలయ్య, రూరల్ అధ్యక్షులు బెజవాడ జగదీష్, ఉప్పు మహేంద్ర, మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, కౌన్సిలర్లు, మండల అధికారులు, ఆలయ పాలక మండల సభ్యులు పాల్గొన్నారు.



చెత్త ఊడుస్తున్న ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి



మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

'ఉపాధి' చట్టం మార్పు హేయం

ప్రజాశక్తి-బిట్రగుంట

ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరును తీసివేసి విబిజిఆర్ఎంఎంజె పేరుతో పార్లమెంట్లో బిల్లుపెట్టి ఆమోదింపచేసుకొని ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేసే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల వెంకయ్య పేర్కొన్నారు. బోగోలు సిపిఎం కార్యాలయంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా శనివారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005 సంవత్సరంలో ప్రధానిగా మన్మోహన్‌సింగ్ నాయకత్వంలో యుపిఎ ప్రభుత్వంలో వామపక్షాలు భారతదేశంలో ఉన్న పేదలు, వ్యవసాయ కార్మికులు వలసలు పోకుండా నిరోధించేందుకు మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పార్లమెంటులో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 2005వ సంవత్సరంలో చట్టాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ఈ చట్టం వల్ల దేశంలో వలసలు ఆగిపోయి పేదలు లబ్ధి పొందుతూ వారి జీవన ఉపాధి కొనసాగిస్తున్నారన్నారు. కానీ నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి బడ్జెట్లోనూ ఉపాధి హామీ నిధులను తగ్గిస్తూ వస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిఒలను సిపిఎం మండల శాఖ, వ్యకాసం, ఇతర ప్రజాసంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని తెలియజేశారు. మండల సిఐటియు కార్యదర్శి చల్ల నరహరి, కడనూతల శాఖ కార్యదర్శి పోట్లూరి శ్రీనివాసులు, సిఐటియు సహాయ కార్యదర్శి ఎస్ కె అన్వర్ భాషా, సిఐటియు ఉపాధ్యక్షులు బాదుల్లా, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు యానాదయ్య, విశ్వనాథరావుపేట శాఖ కార్యదర్శి ఎన్ రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

నూతన 'ఉపాధి' చట్టం జిఒలు దగ్ధం

ప్రజాశక్తి-కావలి

వ్యవసాయ కార్మిక సంఘం కెవిపిఎస్ సిఐటియు ఆధ్వర్యంలో శనివారం కావలి ఎంపిడిఒ ఆఫీసు గాంధీబొమ్మ దగ్గర ఎం.ఎన్.ఆర్.ఇ.జి.ఎ. ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్త బిల్లు తీసుకువచ్చిన కేంద్ర బిజెపి ఎన్‌డిఎ చర్యలను నిరసిస్తూ, ఆ బిల్లు కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ప్రదర్శకులు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మరింత పటిష్టంగా కొనసాగించాలని గాంధీపేరును తొలగించకూడదని వీబిజిరాంజి పేరు మార్చడంపైన వక్తలు తీవ్రంగా ఖండించారు. పాతచట్టాన్ని కొనసాగించాలని, రూ.2.50 వేలకోట్లు కేటాయించి మరింత పటిష్టంగా అమలు జరపాలని, బకాయిలు తక్షణం ఇవ్వాలని, ఉపాధి పనులు 200 రోజులు కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి.సీతారామయ్య, కార్యదర్శి రాధాకృష్ణయ్య, కెవిపిఎస్ కే.జాన్, సిఐటియు ఎస్‌కె అమీర్ భాషా, మధు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..

ప్రజాశక్తి - కావలి

ప్రజలందరూ బాధ్యతగా పర్యావరణాన్ని పరిరిరక్షిద్దామని కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 18వ వార్డులో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, టిడిపి నాయకులు, వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

సమాజంలో కార్మికులది కీలకపాత్ర

ప్రజాశక్తి-కోవూరు

కార్మికులు, ఉద్యోగులు సమాజసేవలో కీలక పాత్ర పోషిస్తున్నారని సిఐటియు జిల్లా నాయకులు ఎం.మోహన్‌రావు అన్నారు. పోషకాహారం అందించే అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రజారోగ్య సేవల కోసం ఆశా కార్యకర్తలుగా, అలాగే ఆస్పత్రుల్లో వివిధ స్థాయిల్లో రోగులకు సేవలందిస్తూ కార్మికులు అంకితభావంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటు పరం చేయకుండా కాపాడేందుకు సిఐటియు నిరంతరం పోరాటం చేస్తోందని తెలిపారు. చిన్న వ్యాపారస్తుల ప్రయోజనాల పరిరక్షణ కోసం సంఘాలను ఏర్పాటు చేసి, వారి వ్యాపారాలు దెబ్బతినకుండా అనుకూలమైన ప్రభుత్వ విధానాల కోసం సిఐటియు కృషి చేస్తోందన్నారు. రైతులు, వ్యవసాయ కార్మికులతో కలిసి వారి హక్కులు, ప్రయోజనాల కోసం ఆందోళనలు నిర్వహిస్తున్నామని, నిరుద్యోగ సమస్యను నిర్మూలించి అందరికీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిఐటియు పోరాటం సాగిస్తోందని మోహన్ రావు వివరించారు. ఈ లక్ష్యాల సాధన కోసం రాబోయే



విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

సిఐటియు అఖిల భారత మహాసభల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాబోయే మహాసభలను విజయవంతం చేయడానికి ప్రజలు, ప్రజాసంఘాలు తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో మరింత విస్తతంగా ప్రజాసేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు, గండవరం శేషయ్య, గండవరం బుజ్జయ్య, పి.హరి, అప్రోచ్, పెద్దబ్బయ్య, ఎస్‌కె సంధాని, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్‌డిఒ సూచనలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

వ్యక్తిగత పరిశుభ్రతతోనే విద్యాభివృద్ధి సాధ్యం అవుతుందని ఆత్మకూరు ఆర్‌డిఒ బి.పావని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు కోసం చేపట్టిన ముస్తాబు కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముస్తాబు కార్నర్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో ఆర్‌డిఒ, ప్రజాప్రతినిధులు ముఖాముఖి కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులకు స్వచ్ఛ్ ఆంధ్ర - స్వర్ణాంధ్ర గురించి వివరించారు. పరిశుభ్రత గురించి విద్యార్థులను ప్రశ్నించి వాళ్ళ ద్వారా సమాధానాలు రాబట్టారు. అనంతరం డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఎం.వి. జానకిరామ్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. పాఠశాల వార్డ్ కౌన్సిలర్ సూరా భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తమకూటమి ప్రభుత్వం విద్యారంగానికి ఎనలేని కషి చేస్తుందని విద్యార్థుల శ్రేయస్సు కోసం గౌరవ ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి నిర్విరామంగా కృషి చేస్తున్నారన్నారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల



మాట్లాడుతున్న ఆర్‌డిఒ పావని

చంద్రారెడ్డి మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం విద్యార్థులకు పౌష్టికాహారంగా ఉపయోగపడుతుందన్నారు. విద్యారంగానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదివి ఉన్నత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, కొప్పోలు రమాదేవి, మహబూబ్ బాషా మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, ఆత్మకూరు సిఐ గంగాధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయిని, ఎంఇఒలు అనంతలక్ష్మి, చలపతి, తదితరులు పాల్గొన్నారు.

గిన్నీస్‌బుక్‌లో జిష్ణుఆర్యన్‌కు చోటు

ప్రజాశక్తి-నెల్లూరు



మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ మనువడు గంటా జిష్ణు ఆర్యన్ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నాడు. మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె శరణి, భీమిలి ఎంఎల్‌ఎ గంటా శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ ఇరువురు భార్యా భర్తలు. కేవలం 60 సెకన్ల వ్యవధిలో 216 దశాంశాల (డెసిమల్స్) స్వర్ణ నిష్పత్తి (గోల్డెన్ రేషియో) ని చెప్పడం ద్వారా హైదరాబాద్ లో ఈ రికార్డు సృష్టించాడు. ఆర్యన్‌కు అఖిల్ కోచ్‌గా వ్యవహరించారు. 8యేళ్ల వయసులో ఇంతటి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక క్రమశిక్షణ సాధించడం అరుదు. ఆర్యన్ తండ్రి గంటా రవితేజ, తల్లి శరణి మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె ఇద్దరూ నారాయణ విద్యాసంస్థలకు డైరక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. అరుదైన రికార్డు సాధించిన ఆర్యన్ ప్రతిభను ప్రశంసిస్తూ పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

ఫ్లోరోసిస్ వ్యాధిపై అప్రమత్తం

ప్రజాశక్తి-జలదంకి : ఫ్లోరోసిస్ వ్యాధి పై ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఫ్లోరోసిస్ నివారణ అధికారిణి డాక్టర్ దివ్య పేర్కొన్నారు. మండలంలోని చినుకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఫ్లోరోసిస్ వ్యాధి పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జలదంకి పిహెచ్సి పరిధిలో జరిగిన ఈ సదసకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా నివారణ అధికారిని డాక్టర్ దివ్య పలు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని బి.ఉమా కుమారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జే ధనలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు కె శ్యామల, నీలిమ, ఆశా కార్యకర్తలు పి రాజేశ్వరి, టి భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ

పర్యావరణాన్ని కాపాడుకుందాం..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

ఇంటికో మొక్కను నాటడం వల్ల పర్యావరణాన్ని కాపాడవచ్చు అని మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం పట్టణం మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్వచ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలుషితమైన వాతావరణం బయటపడి స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించాలంటే చెట్లను నాటడమే ఏకైక పరిష్కారమని ఆమె పేర్కొన్నారు. ఇళ్లలోని చెత్తాచెదారాలను వీధులలోని కాలువలలో వేయకుండా డస్ట్ బిన్ లోనే వేసి మున్సిపల్ సిబ్బందికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, వైస్‌చైర్మన్ యరటపల్లి శివకుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు టంగుటూరు మల్లారెడ్డి, కౌన్సిలర్ బి మల్లారెడ్డి ఆయన సతీమణి పద్మ, పలువురు కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి డోర్ డెలివరీ మాసోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

ఆర్‌టిసి లాజిస్టిక్స్ విభాగంలో డోర్ డెలివరీ మాసోత్సవాలను 20 నుంచి జనవరి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) ఎం.కల్పన తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) బి.మల్లికార్జున, సూపర్ వైజర్లు రత్నం, సిహెచ్ మాలకొండయ్య, డి రవి ప్రకాష్, సత్యానందం, ఉద్యోగ సంఘం నాయకులు, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, కేవీ రమణయ్య, సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-మర్రిపాడు

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మాజీ ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వైసిపి విద్యార్థి, యువత ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సహకారంతోఆదివారం మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు మండల వైసిపి యువత అధ్యక్షులు చంద్ర నారాయణ స్వామి తెలియజేశారు. ఉదయం 8గంటలు నుండి మధ్యాహ్నం 12గంటలు వరకు నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి నాయకులు, కార్యకర్తలు, మేకపాటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అంకమ్మ దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి మర్రిపాడు

మండలం చుంచులూరు గ్రామంలో వెలసివున్న శ్రీ అంకమ్మ, మల్లెం కొండేశ్వరస్వామి దేవస్థానం 4వ వార్షిక బ్రహ్మోత్సవాలను నిర్వాహకులు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల అభిషేకాలు, పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అంకమ్మ తల్లి, మల్లెంకొండేశ్వర స్వామివార్లకు నూతన మకర తోరణాలను చేయించి అలంకరింప చేశారు. కార్యక్రమంలో కోరెపు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులపై పోలీసుల జులుం

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు తమకు చేసిన హామీలు అమలు చేయాలంటూ మున్సిపల్ కార్మికులు కార్పొరేషన్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్న మున్సిపల్ కార్మికులపై పోలీసులు జులుం ప్రదర్శించారు. కార్పొరేషన్ కార్యాయం ఎదుట 42రోజుల నుంచి కార్మికులు నిరసన చేస్తున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నిరసన కార్యక్రమాన్ని తీవ్రతరం చేశారు. ఈ క్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టి తమ సమస్యలను విన్నవించుకోవాలని ప్రయత్నం చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు మున్సిపల్ కార్మికుల వద్దకు చేరుకొని మంత్రి క్యాంపు కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేసే ఆలోచన విరమించుకోవాలని, మంత్రి క్యాంపు కార్యాలయం అధికారులను కార్మికుల వద్దకు వచ్చే ఏర్పాటు చేస్తామని సర్ధిచెప్పారు. క్యాంపు కార్యాలయం నుంచి మంత్రి పర్సనల్ పిఎ కార్మికుల వద్దకు చేరుకొని సర్ధిచెప్పే ప్రయత్నం చేశారు. తమ సమస్యకు రెండు రోజుల్లో పరిష్కారం లభించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని ప్రకటించారు. రెండోరోజు నగర పాలక సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో మున్సిపల్ కార్మికులు ఆ ప్రాంతానికి చేరుకొని తమ సమస్యను వివరించుకుంటామని, భారా షాహిద్ దర్గా ప్రాంతం నుంచి భారీ స్థాయిలో ప్రదర్శనగా బయల్దేరారు. ఈ ప్రదర్శనను పోలీసు బలగాలు అడ్డుకొనే ప్రయత్నం చేశాయి. పోలీసు చర్యలకు గట్టిగా ఎదుర్కొంటూ కార్పొరేషన్ కార్యాలయం దగ్గరకు చేరుకున్నారు. మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరిస్తామని గతంలో అధికారులు హామీ ఇచ్చారు. ఆ హామీలు అమలు చేయాలి కోరుతూ కార్పొరేషన్ అధికారులకు వినతిపత్రం అందజేయాలని పట్టుబట్టారు. కార్పొరేషన్ కార్యాలయంలోకి వెళ్లేందుకు తమను అనుమతించాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సమయంలో పోలీసుల మధ్య మున్సిపల్ కార్మికుల మధ్య తోపులాటలు తీవ్రస్థాయిలో చోటు చేసుకున్నాయి. ఈ తోపులాటల మధ్య పలువురు మున్సిపల్ కార్మికులకు రక్తగాయాలయ్యాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు 63 మందిని పోలీసులు అరెస్టు చేసి ముత్తుకూరు పోలీసు స్టేషన్‌కు తరలించారు. తమ నాయకులను, కార్మికులను పోలీసులు వదిలే వరకు తాము వెళ్లే ప్రసక్తే లేదంటూ కార్పొరేషన్ కార్యాలయానికి సమీపంలో కార్మికులు బైటాయించి ఆందోళన చేపట్టారు. దాంతో అరెస్టు చేసిన వారిని సొంత పూచీకత్తుపై పోలీసులు వదిలిపెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఒక పథకం ప్రకారం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తుందని, అందులో భాగంగానే ఉపాధి హామీ పథక చట్ట సవరణ చేస్తున్నట్లు ప్రకటించి ఏకంగా పథకం పేరునే మార్పుచేయడం దారుణమంటూ వ్యవసాయ, రైతు, కౌలు రైతులు ఆందోళనలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని, మహాత్మగాంధీ గ్రామీణ ఉపాది హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యుపిఎ ప్రభుత్వ పాలనలో వామపక్ష పార్టీల సిఫారస్సు మేరకు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించేందుకు మహాత్మగాంధీ పేరుతో గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి తీసుకొచ్చిందన్నారు. ఈ పథకం వల్ల గ్రామీణ ప్రాంతాలల్లో అనేక మందికి వంద రోజుల పాటు ఉపాధి లభిస్తుందని, అందుకు తగిన విధంగా బిజెపి ప్రభుత్వం నోటిఫికేష్ విడుదల చేసిందని గుర్తు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఈ పథకం అమలు చేసేందుకు అవసరమైన నిధులను కేంద్రం 90శాతం, రాష్ట్రం 10శాతం కేటాయిస్తుంటే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వల్ల కేంద్ర వాట 60శాతం రాష్ట్రం వాట 40శాతం పెంచిందని, దానివల్ల రాష్ట్రంపై ఆర్థిక భారం పడుతుందంటూ ప్రజలు ఆందోళన బాటపడుతున్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి మహాత్మగాంధీ పేరును మాయం చేయాలన్న ఆలోచనతో గాంధీజీని చంపిన గాడ్సే పేరును బిజెపి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చే విధంగా పాలన సాగిస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అసలే ఇరుకైన రహదారులు.. ఆపై మరమ్మతుల పేరుతో అయ్యప్పగుడి, ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జీల మూత, ఇది చాలదనట్లు ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలోని ఆధునీకరణ పనుల పేరుతో అండర్ బ్రిడ్జీ పనులు ప్రారంభం కావడంతో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు సతమతమౌతున్నారు. వీటన్నింటికీ తోడు పండుగల సీజన్ ప్రారంభం కావడంతో సాయంత్ర సమయంలో వస్త్ర దుకాణాల ప్రాంతంలోని రహదారులపై, షాపింగ్ మాల్స్ ప్రాంతంలోని రహదారులపై వాహనాలు నిలిపివేయడం వల్ల ట్రాఫిక్ పద్మవ్యూహంలో జనం చిక్కుకోని విలవిలలాడుతున్నారు. ఉదయం పాఠశాలలకు వెళ్లే వాహనాలు, ప్రభుత్వ కార్యాలయాలకు విధుల నిర్వహణకోసం ఇంటి నుంచి వాహనాలపై ప్రయాణించే ఉద్యోగులు, ప్రయివేట్ కళాశాలల వాహనాలు హారన్‌లతో ప్రజల చెవులకు చిల్లులు పడుతున్నాయి. ఈ సమయంలో ట్రిఫిక్ సమస్య తలెత్తకుండా పర్యవేక్షించాల్సిన పోలీసులు తమ వల్ల కావడం లేదంటూ ముఖం చాటేస్తున్నారు.

వీ క్ష ణం